# ఆ కళ్ళలో వాన



తూర్పున మేఘాలు పట్టాయి.

కొన్ని మాసాల నుంచి తీవ్రమైన ఎండ- నిప్పుసూదులు గుచ్చుకున్నట్టు ండే ఎండ!

నేలనే నమ్ముకొన్న ఆ పల్లీయుల్నీ, చెట్లనీ, జీవాలనీ, రాయీ రప్పనే తేడా లేకుండా సాధించింది, వేధించింది.

నేడు ఆకాశంలో మబ్బులు నిలిచాయి. కరుణగా మోడాలు కరిగాయి.

చల్లగా, చిరుగాలి రాగా సన్నగా చిటపట చినుకల సడి మొదలైంది.

కాఫీపొడి తేవడానికి షావుకారు అంగడికి బయల్దేరిన సాంబన్నను దర్పమైన గొంతుతో పిలిచాడు ఆ పల్లె పెద్ద తలకాయ రెడ్డి.

తెల్లగా ఇస్త్రీ చేసిన జుబ్బా, పంచ, కాలికి నల్లని చెప్పులు. తక్కువగా శ్రమించే కులాసాగా పెరిగిన శరీరం. పైకి ఎగదువ్విన తల, మూతిమీద గుబురుమీసం. రావిమాను కట్టపై కొలువుతీరిన రెడ్డిని చూసి దండం పెట్టగానే, సాంబన్నకు సిగరెట్ ప్యాక్ పట్టుకు రమ్మని చెప్పాడు. అక్కడున్న నలుగురు పెద్ద మనుషులు ఒక క్షణం సాంబన్నను చూశారు. తర్వాత వారి రామాయణంలో పడ్డారు. కాని వాన వుండనీయలేదు.

మట్టి వాసన పీలుస్తూ, తడుస్తూ షావుకారి అంగడి చేరాడు.

పిల్లలు వాన అని ఎగుర్తున్నారు. వక్కాకు నములుతూ ఒక అవ్వ నల్ల మబ్బుల్లో నారాయణుడు కన్పిస్తున్నట్టు రెప్ప వాల్చకుండా గగనాన్నే చూస్తోంది.

షావుకారంగట్లో జనం. వంటింట్లోంచి నూనె వాసన. మిరపబజ్జీల వాసన. పిండి మిరపకాయల్ను తల్చుకోగానే సాంబన్నకి నోరూరింది. తనకి కావల్సింది తీసికొని రావిమాను దగ్గరకొస్తే రెడ్డికి గొడుగు తెచ్చిన నల్లటి పిల్లవాడు మినహా ఎవరూ లేరు. వాడు సిగరెట్ ప్యాక్ అందుకొని ఉత్తరం వైపు పరుగుతీశాడు. అంటే రెడ్డి వెంద్రి కోసం వెళ్ళాడని సన్నగా నవ్వుకున్నాడు సాంబన్న.

వాన హెచ్చైంది. సాంబన్న దగ్గరున్న రామయ్య తాత కొట్టులోకి దూరాడు. మలక మంచంపై వున్న తాత సాంబన్నని ఆదరంగా పిలిచాడు. కట్టెలు పొయ్యిలోకి ఎగవేసి మంటను రేపుతూంది అవ్వవ్వ. పొయ్యి మీద సత్తు తపేలలో బువ్వ ఉడుకుతున్న వాసన.

"వాన దిగిందని పశుల్ని తిప్పుకొని ఇంటికి రాగూడదా" మనవడి గురించి ఆలోచిస్తూ అన్నాడు రామయ్య తాత. కాసేపు మాటల్లో పడ్డారు. రాత్రంతా పడితే వాన పంట వేసేకి వీలౌతుందని, పశువులకి గడ్డి దొరుకుతుందని ఆ సంభాషణల సారం.

వానలో ఒక రకం తగ్గు కన్పడగానే సాంబన్న దౌడు తీశాడు. అతనికీ నదుమ పెళ్ళైంది. రెండెకరాల చేను, చిన్న కొట్టం వుంది. కష్టించే రకం. వేరే బాధ్యతలు లేవు.

"గంగీ! అంతరగంగీ! పొడి తెచ్చాను. కాఫీ పెయ్యి."

మామూలుగా గంగ తుళ్ళిపడి గలగల పారే గంగమ్మే. కాని ఇప్పుడు మొగం వాడింది.

నెమ్మదిగా ఎండుపుల్లలు రెండేసి చిన్న మంట రేపింది.

వాన తిరిగి ఉధృతమయింది.

"ఈసారి చేలకి అదునులోనే విత్తనాలు పడతాయి."

ఆంతరగంగి కనుల నీరు గిరున తిరిగింది.

"అదేందే, ఏడుపు?"

ఆమెకు అప్పులు, వడ్డీ వ్యూహం నుంచి బయటపడలేక వారం కిందట వున్న చేను అమ్మిన పుట్టింటి వాళ్ళు గుర్తు వచ్చారు. పక్క ఊరే వారిది. ఆ ఊరిపై నుంచీ వస్తున్నది వాన. అంతర గంగిని కెలికి కెలికి పోతూంది.

— బద్వేలి రమేష్


ప్రవేశ రుసుము లేదు





## రు. 50,000/- విలువగల బహుమతులను గెలుపొందండి

**సుమారు ఒక వెయ్యి బహుమతులు**

మొదటి బహుమతి: 20" కలర్ టెలివిజన్/165 లీటర్ల గోద్రేజ్ రిఫ్రిజిరేటర్

రెండవ బహుమతి: ఎం.బి.సిస్టమ్ క్రింద ఉషా ఎక్స్పో 90 టూ-ఇన్-ఒన్

మూడవ బహుమతి: 10 గ్రాముల బంగారపు ఆభరణముల సెట్టు లేదా 200 ఇతర ఆకర్షణీయమైన బహుమతులు

**Send your entries:**

**USHA AGENCY**
RAILWAY ROAD
**GHZIABAD CITY**-201 009

1. భారతదేశపు జాతీయ పక్షి ఏది..................?
2. భారతదేశంలో ఎత్తైన పర్వతము ఏది..................?
3. భారతదేశపు జాతీయ ఆట ఏది..................?
4. భారతదేశపు జాతీయ జంతువు ఏది..................?

పైన పేర్కొన్న ప్రశ్నలకు 15 రోజులలోగా జవాబులు వ్రాయండి.
ఒక కుటుంబము ఒక్క జవాబును మాత్రమే పంపాలి. (ప్రవేశము)